నమస్తే తెలంగాణ
రంగారెడ్డి

5 | రంగారెడ్డి, ఆదివారం 7 జనవరి 2024 | RANGAREDDY

తప్పులు లేకుండా డేటా నమోదు చేయాలి

ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న జడ్పీసీఈవో దిలీప్‌కుమార్

ఆమనగల్లు, జనవరి 6 : ప్రజాపాలన దరఖాస్తుల డేటాను తప్పులు లేకుండా నమోదు చేయాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో దిలీప్‌కుమార్ స్పష్టం చేశారు. శనివారం కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల మండలాల్లో ప్రజాపాలన దరఖాస్తుల డేటా నమోదును ఆయన పరిశీలించారు. అనంతరం ఆమనగల్లులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 2,46,626 లక్షల కుటుంబాలుండగా శుక్రవారం వరకు 2,68,875 లక్షలు, ఆమనగల్లు మండలంలో 4,911 వేలు, ఆమనగల్లు మున్సిపాలిటీలో 5133 ప్రజాపాలన దరఖాస్తులు వచ్చినట్లు ఆయన వెల్లడించారు. డేటా ఎంట్రీ చేసేటప్పుడు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ డేటా ఆధారంగానే లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. ఈ నెల 17 వరకు డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్, తహసీల్దార్ లలిత, ఎంపీవో శ్రీలత పాల్గొన్నారు.

డ్రోన్లతో సులువుగా మందుల పిచికారీ

చేవెళ్ల రూరల్, జనవరి 6 : డ్రోన్ స్ప్రేతో రైతులకు అధిక భారం తగ్గి, సమయం ఆదాతో పాటు అనేక లాభాలున్నాయని మండల వ్యవసాయ అధికారి తులసి అన్నారు. మండలంలోని హస్తేపూర్, ఎన్కేపల్లి గ్రామాల్లో శనివారం డ్రోన్ స్ప్రేపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. ఎస్సీ, బీసీ రైతులకు రూ.50 వేల నుంచి 80 వేల వరకు సబ్సిడీపై డ్రోన్ స్ప్రే పరికరాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. డ్రోన్ స్ప్రే పరికరం ధర రూ.6 లక్షల వరకు ఉంటుందని, ఒక గంట చార్జింగ్‌తో 6 ఎకరాల వరకు స్ప్రే చేయవచ్చని, ఎకరానికి 10 లీటర్ల మందు పిచికారీ చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే సైన్స్‌ఫెయిర్

బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులు

షాబాద్, జనవరి 6: ప్రతిభను వెలికితీసేందుకు సైన్స్‌ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతుందని ఎంఈవో శంకర్‌రాథోడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో వెల్‌స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన నమునాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, సర్పంచ్ సుబ్రహ్మణ్యేశ్వరి, వెల్‌స్పన్ ఫౌండేషన్ జీఎం సురేఖ, ప్రాజెక్ట్ మేనేజర్ భద్రయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాడి రైతుల సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్ర విజయ డెయిరీ ఎండీ లక్ష్మిని కలిసిన మండలంలోని పాల సొసైటీ అధ్యక్షులు

కడ్తాల్, జనవరి 6 : పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ ఎండీ లక్ష్మిని శనివారం మండలంలోని పాల సొసైటీ అధ్యక్షులు కలిశారు. నెల రోజులుగా పాల సేకరణకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో పాడి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు నిర్ణీత సమయానికి పశువుల దాణాను అందించలేకపోతున్నారని పేర్కొన్నారు. కడ్తాల్‌లోని పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ నిరుపయోగంగా ఉన్నదని, దానిని వెంటనే ప్రారంభించి అర్హులకు దుకాణాలను కేటాయించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఎండీ సానుకూలంగా స్పందించారని సొసైటీ సభ్యులు తెలిపారు. ఎండీని కలిసినవారిలో కడ్తాల్, కొండ్రిగానిబోడుతండా, చల్లంపల్లి, నిర్దవెల్లి, విఠాయిపల్లి జంగారెడ్డిపల్లి గ్రామాల పాల సొసైటీ అధ్యక్షులు వెంకటేశ్, బిచ్చానాయక్, కృష్ణయ్య, రంగయ్య, శ్రీకాంత్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి ఉన్నారు.

విజ్ఞాన్‌లో 'ఇన్నోవేటివ్ ప్రాజెక్టు ఎక్స్-2024'

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 6 : విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతిక నైపుణ్యతను వెలికి తీసేందుకు ఎక్స్‌పోలు దోహదపడుతాయని విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల సీఈవో బోయపాటి శ్రావణ్ అన్నారు. కళాశాలలో శనివారం నిర్వహించిన 'ఇన్నోవేటివ్ ప్రాజెక్టు ఎక్స్-2024'ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సివిల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, ఐటీ, ఏఐఎంఎల్, డేటాసైన్స్, మెకానికల్, ఏఐడీఎస్ వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు సైబర్ భద్రత, సౌరశక్తి, బ్యాటరీ టెక్నాలజీ, ఐవోటీ 488 ప్రాజెక్టును ప్రదర్శించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దుర్గా సుకుమార్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, పీఆర్‌వో, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను అనగా పరశమ్‌దాస్ తండ్రి బాగబాత్‌దాస్, గ్రా॥ సంతోష్‌నగర్, మం॥ నాగర్‌కర్నూల్, నాగర్‌కర్నూల్ జిల్లా, వాస్తవ్యుల స్వార్జితం కింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ పాడ్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఎవరికైన ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 7 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్తి ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు సాగుతారు.
ఆస్తి వివరాలు: గ్రా॥ షాద్‌నగర్, మం॥ ఫరూఖ్‌నగర్, జిల్లా రంగారెడ్డి పరిధిలో గల సర్వే నెం.293/p . 146 చ.గ. ప్లాటు కలదు. **హద్దులు: తూర్పు:** Plot No.13, **పడమర:** 30 Feet. wide Road,**ఉత్తరం:** Plot No.20, **దక్షిణము:** Plot No.18
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

PUBLIC NOTICE

General public are here by informed that our clients BANDUGULA DANIEL SOLMON S/o. B.Ratahnaiah, Age: 63 Years, Occ: Business, R/o.Hyderabad and another intended to purchase the land admeasuring Ac. 6.03 guntas in survey No.8, situated at Kondurg West Village, Kondurg Mandal, Ranga Reddy District, State of Telangana and bounded by: NORTH : TEMPLE, SOUTH : LAND BELONGS TO KRISHNAMACHARY, EAST: ROAD, WEST : LAND BELONGS TO V. KRISHNAIAH and upon consensus they have also paid sale consideration to 1. ADHURI INNA REDDY S/o. A.Show Reddy, Age: 58 years, Occ: Agriculture 2. KOMMAREDDY INNA REDDY S/o.K.Chinnappa Reddy, Age: 73 years, Occ: Agricultre 3. SALIBINDLA PAPI REDDY S/o. S.Rayapu Reddy, Age: 73 Years, Occ: Business 4. ADHURI CHENNAPPA REDDY S/o.Aduri Joji Reddy, Age:68 years, Occ: Agriculture, All are residing at Kondurg Village and Mandal, Ranga Reddy District. 5.VINEELA THIRUMALA REDDY W/o. Tirumalareddy Bala Sukumar Reddy, D/o. Late Salman Reddy, Age:27 years, Occ: House wife, R/o. 4-47, Reddy Palem, Thimmapur Village and Mandal, Ranga Reddy District represented by her G.P.A. Holder Mr.Thirumalreddy Jojireddy S/o. T.Agusten Reddy who are the absolute owners and peaceful possessors of the said property.
Anybody having any claims, rights or interest with regard to the above said property may contact the undersigned along with the relevant original documents within 15 days from the date of publication of this notice or else our clients shall proceed with the sale transaction and get the property registered in their names. Our clients shall not be responsible for any claims thereafter and anybody doing so shall be solely responsible for the costs and consequences thereof.
Sd/- K.GIRIDHAR RAJU, ADVOCATE
#F-41, First Floor, Raghavaratna Towers, Beside Medwin Hospital,ChirgaAli lane, Abids, Hyderabad-500001.Phone No: 8074132326.

మృతదేహంతో ఇంటిముందు ఆందోళన

తుర్కయాంజాల్, జనవరి 6 : భర్త వేధింపులు తాళలేక ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి శ్రీరామ్‌నగర్ కాలనీలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రానికి చెందిన నారాయణ జోషి(37), ఛంఛల్ జోషి(31) కొంతకాలంగా తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో నివాసముంటున్నారు. వీరికి 14 సంవత్సరాల క్రితం పెండ్లయింది. వీరి మధ్య తరచుగా గొడవలు జరిగేవని.. నారాయణ భార్యను వేధింపులకు గురి చేసేవాడని.. ఈ క్రమంలో అసహనానికి గురైన ఛంఛల్ ఫ్యాన్‌కు ఉరేసుకుందని తెలిపారు. దీంతో తన కూతురి మరణానికి నారాయణ జోషి వేధింపులే కారణమని.. వాడిని కఠినంగా శిక్షించాలని కోరుతూ మృతురాలి తండ్రి, బంధువులు ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో బంధువులు మృతదేహాన్ని తమ రాష్ట్రానికి తీసుకెళ్లారు.

నిబంధనలు అధిగమిస్తే చర్యలు

మొయినాబాద్, జనవరి 6 : మండల పరిధిలోని హిమాయత్‌నగర్ రెవెన్యూలోని సర్వే నం.145లో గల భూమిలోకి ఎవరు కూడా ప్రవేశించవద్దని, ఎవరైనా సీఆర్‌పీసీని అధిగమిస్తే.. వారిపై చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్న సర్వే నం.145లో 9.27 ఎకరాల విస్తీర్ణం గల భూమి ఉంది. ఆ భూమి విషయంలో తరచుగా ఇరు వర్గాల వారు గొడవలు పడి శాంతి భద్రతలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నారని పోలీసు అధికారులు చేవెళ్ల ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆర్డీవో ఆ భూమిని పరిశీలించి అక్కడ సెక్షన్ 145 సీఆర్‌పీసీ అమలులో ఉందని.. ఎవరు కూడా భూమిలోకి ప్రవేశించరాదని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఎవరైనా సెక్షన్‌లోని నిబంధనలను అధిగమించి ప్రవేశిస్తే.. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో ఆదేశాలు జారీ చేస్తూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారని సీఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

నేడు కొత్తూరుకు ఎమ్మెల్యే రాక

కొత్తూరు, జనవరి 6: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొత్తూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మక్తగూడలో నూతన పంచాయతీ భవనం, గూడూరు, ఎస్బీపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాల భవనం, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు.

దేవాలయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

షాబాద్, జనవరి 6: దేవాలయ వార్షికోత్సవానికి గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను శనివారం అందజేశారు. మండలంలోని దైవాలగూడ గ్రామంలో ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం జరుగనుంది. కార్యక్రమానికి రావాల్సిందిగా గ్రామస్తులు నవాబుపేట్ మండలంలోని చించల్‌పేట్ గ్రామంలో ఎమ్మెల్యే కాలె యాదయ్యను ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కడమంచి సత్యనారాయణ, శ్రీనివాస్, అనపురం నర్సింహులు, రఘు, రమేశ్, జయరాం, విఠల్ తదితరులున్నారు.

ఎమ్మెల్యే యాదయ్యకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న గ్రామస్తులు

బ్రేక్‌ఫాస్ట్ @ 7,60,938

- మూడు నెలలుగా విజయవంతంగా సాగుతున్న 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'
- జిల్లాలో విడుతలవారీగా 365 ప్రభుత్వ పాఠశాలల్లో అమలు
- పాఠశాలల్లో గణనీయంగా పెరిగిన విద్యార్థుల హాజరు శాతం
- బ్రేక్‌ఫాస్ట్ పథకంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆనందం

రంగారెడ్డి, జనవరి 5 (నమస్తే తెలంగాణ) : రంగారెడ్డి జిల్లా వేదికగా రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన సీఎం అల్పాహార పథకం జిల్లాలో విజయవంతంగా సాగుతున్నది. అక్టోబర్ 6న ప్రారంభించిన ఈ పథకం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఓ వరంగా మారింది. దశలవారీగా ఈ పథకాన్ని విస్తరిస్తూ వస్తుండగా.. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో 365 పాఠశాలల్లో దిగ్విజయంగా అమలవుతున్నది. ఇప్పటి వరకు ఆయా పాఠశాలలకు చెందిన 7,60,938 మంది విద్యార్థులు బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు. గతంతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరిగిందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. పస్తుల నుంచి విముక్తి కల్పించిన పథకంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఖుషీగా ఉన్నారు.

ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం..

ఈ ఏడాది అక్టోబర్ 6న మహేశ్వరం నియోజకవర్గంలోని రావిర్యాల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఆ రోజు నుంచి నేటి వరకు ఈ పథకం సక్సెస్‌ఫుల్‌గా అమలవుతున్నది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాన్ని అందిస్తున్నారు. విద్యార్థుల కడుపు నింపి వారి మేధస్సు చురుకుగా పనిచేసేందుకు గత ప్రభుత్వ హయాంలోనే రాగి జావ, కోడిగుడ్డు, అరటి పండుతోపాటు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని అందించారు. అల్పాహారంతో మరింత పౌష్టికాహారాన్ని అందించవచ్చన్న ఉద్దేశంతో అల్పాహార పథకాన్ని కేసీఆర్ అమలు చేశారు. అల్పాహారంగా కిచిడీ, పొంగల్, ఉప్మా వంటి వాటిని విద్యార్థులకు అందిస్తున్నారు. ఇది విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడనుండడంతోపాటు బడిపిల్లల హాజరు శాతం పెరిగి డ్రాపౌట్స్ గణనీయంగా తగ్గాయని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

పస్తుల నుంచి విముక్తి

జిల్లాలో 881 ప్రాథమిక పాఠశాలల్లో 63వేల మంది, 181 ప్రాథమికోన్నత పాఠశాలల్లో 15,500., 248 హైస్కూళ్లలో 65వేల మంది విద్యనభ్యసిస్తున్నారు. ప్రస్తుతం 365 పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలవుతుండగా.. ఇప్పటి వరకు 7,60,938 మంది విద్యార్థులు ఈ పథకంతో లబ్ధిపొందారు. రాత్రి భోజనం మినహా విద్యార్థులకు కడుపు నిండా ఆహారం ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతున్నది. ఒకప్పుడు పస్తులతో విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేవారు. ఈ పథకంతో విద్యార్థులకు పస్తుల నుంచి విముక్తి కల్పించింది.

జిల్లాలో బ్రేక్‌ఫాస్ట్ పథకం వివరాలు

మండలం	పాఠశాలలు	లబ్ధి పొందిన విద్యార్థులు
అబ్దుల్లాపూర్‌మెట్	32	64,326
ఆమనగల్లు	29	20,565
బాలాపూర్	38	1,52,996
చేవెళ్ల	01	1,926
చౌదరిగూడ	01	6,090
ఫరూఖ్‌నగర్	92	90,512
గండిపేట	08	22,676
హయత్‌నగర్	04	16,800
ఇబ్రహీంపట్నం	12	43,281
కడ్తాల్	01	7,896
కందుకూరు	01	1,200
కేశంపేట	40	66,585
కొందుర్గు	06	800
మహేశ్వరం	09	27,534
మంచాల	30	44,100
రాజేంద్రనగర్	11	16,615
సరూర్‌నగర్	40	1,51,245
శేరిలింగంపల్లి	09	22,951
శంకర్‌పల్లి	01	2,840

చర్యలు తీసుకోవాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 6 : మండల పరిధిలోని ఎలిమినేడు, కప్పాడు గ్రామాల సమీపంలో నిర్మిస్తున్న రైస్‌మిల్లు నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు శనివారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఎలిమినేడు సర్పంచ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విషయమై కలెక్టర్, డీపీవోలకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, ఎలిమినేడు, కప్పాడు గ్రామాల రైతులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్, మహేశ్, రమేశ్, శ్రీనివాస్, భాస్కర్, దేవదాసు, మల్లేశ్ పాల్గొన్నారు.

చేవెళ్ల అభివృద్ధికి నిరంతర కృషి

చేవెళ్లటౌన్, జనవరి 6 : చేవెళ్ల గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ బండారి శైలజ, సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రజక నగర్ కాలనీలో రజక సంఘం నూతన భవనానికి తమ సొంత స్థలం 166 గజాల్లో సొంత నిధులు రూ.25 లక్షలతో పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో చేవెళ్ల సొసైటీ మాజీ వైస్ చైర్మన్ ఆగిరెడ్డి, ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యువజన సంఘం నాయకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగిసిన 'ప్రజాపాలన'

- 8 రోజుల పాటు సాగిన దరఖాస్తుల స్వీకరణ
- జిల్లాలో వచ్చిన దరఖాస్తులు 2,91,470
- జిల్లా వ్యాప్తంగా 558 గ్రామ పంచాయతీల్లో కార్యక్రమం నిర్వహణ
- కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడూ పర్యవేక్షించిన జిల్లా స్థాయి అధికారులు
- ఈ నెల 17వరకు దరఖాస్తులన్నీ పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్న అధికారులు



ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న కార్యదర్శులు

షాబాద్, జనవరి 6: ఆరు గ్యారెంటీల పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 28 నుంచి జనవరి 6వరకు అధికారులు గ్రామాలు, పట్టణాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వీటిలో రెండు రోజులు సెలవులు పోగా మిగతా 8రోజుల పాటు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించి ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు గత నెల 30న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 2,91,470 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లో వంద కుటుంబాలకు ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేసిన అధికారులు ఆయా పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఇందుకోసం తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, ఎంఈవోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించింది. పర్యవేక్షకులుగా జిల్లా స్థాయిలో ఆయా శాఖల అధికారులను ప్రభుత్వం నియమించింది. ప్రతి టీంలోనూ రెవెన్యూ, వ్యవసాయ, విద్య, వైద్య, విద్యుత్, పౌరసరఫరాల శాఖల అధికారులు సభ్యులుగా వ్యవహరించారు. ఆరు గ్యారెంటీలకు సంబంధించి ప్రతి పథకానికి లబ్ధిదారుడి ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు జత చేయాలని అధికారులు సూచించగా, రేషన్‌కార్డు లేని వారు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. రేషన్‌కార్డు లేకున్నా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించగా, చాలామంది లబ్ధిదారులకు రేషన్‌కార్డులు లేకపోవడంతో కార్డు నంబర్ అడిగిన చోట లేదు అని రాసి ఇచ్చారు. లబ్ధిదారుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించిన తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు.

2,91,470 దరఖాస్తులు

రంగారెడ్డిజిల్లా వ్యాప్తంగా చేవెళ్ల, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కల్వకుర్తి (ఆమనగల్లు), రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల పరిధిలోని 26 మండలాల్లో 558 గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించి 2,91,470 దరఖాస్తులు వచ్చాయి. వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున జిల్లాలో మొత్తం 713 కౌంటర్ల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. ప్రతిరోజు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. ప్రజాపాలన నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి రూ.10వేల చొప్పున నిధులను అందజేసింది. మహాలక్ష్మి పథకంలో రూ.2,500 సాయం, రూ.500 గ్యాస్, ఇంటి నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, పింఛన్ తదితర పథకాలకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. ప్రతి దరఖాస్తుకు రేషన్‌కార్డు పెట్టాలనే రూల్ పెట్టడంతో రేషన్‌కార్డు లేని వాళ్లు తమకు ఈ పథకాలు వస్తాయో లేదో అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా రేషన్‌కార్డులు జారీ చేసిన తర్వాతనే అర్హులకు పథకాలు ఇస్తే బాగుండేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

17వరకు ఆన్‌లైన్‌లో నమోదు

ప్రజాపాలన ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను అధికారులు ఈ నెల 17లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 8రోజుల పాటు ప్రజల నుంచి తీసుకున్న దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయాలతో పాటు తహసీల్దార్ కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్లతో ఆన్‌లైన్ నమోదు పనులు నిర్వహిస్తున్నారు. ఏ పథకానికి ఎవరు అర్హులు, ఎవరు అనర్హులో అధికారులు తేల్చనున్నారు.

సొంత పార్టీ నాయకులే అవిశ్వాసానికి సిద్ధం

- తానే కొనసాగుతానని వైస్ చైర్‌పర్సన్ హరిత వెల్లడి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ హరిత

తుర్కయాంజాల్, జనవరి 6 : రాష్ట్రంలో అవిశ్వాసాల పర్వం కొనసాగుతున్న నేపథ్యంలో తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో సైతం అవిశ్వాసం అంశం తెరపైకి వచ్చింది. సాధారణంగా కౌన్సిలర్లు చైర్మన్లు, చైర్‌పర్సన్‌లపై తిరుగుబావుటా ఎగరవేస్తారు. కాని అందుకు పూర్తి భిన్నంగా తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో వైస్ చైర్‌పర్సన్ అవిశ్వాస అంశం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెంది న హరిత కొనసాగుతున్నారు. అయితే శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురా లు, కౌన్సిలర్ మంగమ్మ కొంతమంది కౌన్సిలర్లతో కలిసి సమావేశమయ్యారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌గా తనను ఎన్నుకోవాలని.. అందుకు అందరి మద్దతు తనకు కావాల్సిందిగా కోరినట్లు సమాచారం. అందుకు కౌన్సిలర్లు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. వైస్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెడుతున్నారనే అంశం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో శనివారం వైస్ చైర్‌పర్సన్ హరిత మున్సిపాలిటీ పరిధి తొర్రూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షురాలే తనపై అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేయడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లతో సమావేశం అవడం దారుణమన్నారు. కౌన్సిలర్ల మద్దతు తనకే ఉందని, మరో సంవత్సరం వైస్ చైర్‌పర్సన్‌గా కొనసాగుతానని తెలిపారు.

భగ్గుమన్న విభేదాలు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సాక్షిగా విభేదాలు భగ్గుమన్నాయి. ఆ సమయంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కార్యాలయంలో ఉన్నా తనకు పట్టనట్లుగా వ్యవహరించిన తీరు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులనే విస్మయానికి గురి చేసింది. అసలు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్తుందో అనే అలోచనలో కార్యకర్తలు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

చేవెళ్ల రూరల్, జనవరి 6 : కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తులసి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల, తంగడిపల్లి, ఇబ్రహీంపల్లి, ఎన్కేపల్లి, హస్తేపూర్, మీర్జాగూడ గ్రామాల్లో శనివారం కౌకుంట్ల, చేవెళ్ల ఎస్‌బీఐ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం గాయత్రీగోపాలకృష్ణ, అనూష, వెంకటయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

**నమస్త